కర్నూలు | నంద్యాల వార్త

3 ఏప్రిల్ 2023 సోమవారం పేజీలు 4

కుంభోత్సవ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం

శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్02,ప్రభాతవార్త
శ్రీగిరిక్షేత్రంలో ఈనెల 11 వ తేదిన శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి ఈ వార్షిక కుంభోత్సవం జరుగనున్న నేపథ్యంలో ఆదివారంనాడు దేవస్థానం ఈఓ సుద్దకుంట లవన్న ఆధ్యక్షతన పరిపాలన భవన సమావేశ మందిరంలో స్థానిక రెవిన్యూ,పోలిస్,ఆర్‌టిసి మరియు దేవస్థానం యూనిట్ అధికారులు, సెక్షన్ ఆదికారులు,దేవస్థాన వైదిక సిబ్బంది తదితర అదికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈఓ. మాట్లడుతూ ముఖ్యంగా కుంభోత్సవం క్షేత్ర రక్షణ కోసం నిర్వహించే ఉత్సవంగా పేరొందిన కారణంగా శ్రీఅమ్మవారికి ఉత్సవ సంబంది కైంకర్యాలన్నింటిని పరిపూర్ణంగా జరిపించాలని వైదిక సిబ్బందికి సూచించారు. దేవదాయ చట్టంను అనసరించి క్షేత్రపరిదిలో జంతు మరియు పక్షి బలులు మరియు జీవహింస పూర్తిగా నిషేదించడం జరిగిందని తెలిపారు. అందుకే జంతుబలుల నిషేదానికి అవసరమగు అన్ని చర్యలను చేపట్టాలని నిషేదం అమలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అదికారులను ఆదేశించారు. ఈ విషయంపై స్థానిక రెవిన్యూ మరియు పోలిస్‌శాఖలు పూర్తిగా సహకారం అందించాలని అదికారులను సూచించారు. కుంభోత్సవం సందర్భంగా శ్రీశైలంప్రాజేక్టులో ముందురోజు మరియు కుంభోత్సవం రోజు మధ్యం అమ్మకాలను నిలిపివేసేందుకు తగు ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా జిల్లా సర్వోన్న తాదికారి వారిని విన్నవించాలని కూడా సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎం.కిషోర్,స్థానిక సర్కిల్ ఇన్స్ పేక్టర్ దివాకర్‌రెడ్డి,ఎస్.ఐ లక్ష్మణరావు,తదితరశాఖల అదికారులు పాల్గొన్నారు.

భక్తుల సందడితో.. శ్రీశైలక్షేత్రం

శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్02,ప్రభాతవార్త :
అష్టదశ జ్యోతిర్లింగక్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తుల రద్దిని తలపించాయి. శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది. కాగా భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తు తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. కాగా మల్లన్న దర్శనాబాగ్యం కోరకు భక్తుల సంఖ్యా పెరగడంతో అలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందుల తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.

వేసవి తీవ్రత మొదలైంది. అప్రమత్తంగా ఉండాలని విపత్తుల శాఖ హెచ్చరిస్తోంది. ఏప్రిల్‌లో 48 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయని అలర్ట్ చేసింది. జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఇప్పటికే పగటి పూట ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయి. ఉష్ణోగ్రతలతో పాటుగా వడగాలుల ప్రభావం కూడా అధికంగానే ఉంటుందని అంచనా వేసింది. ముందుముందు మరింతగా ప్రభావం చూపే అవకాశం ఉందని స్పష్టం చేసింది. తెలుగు రాష్ట్రాల్లో పగటి ఉష్ణోగ్రతలు అసాధరణంగా పెరిగిపోతున్నాయి. వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోవడంతో ప్రస్తుతం ర్రాష వ్యాప్తంగా ఎండలు జనాన్ని ఠారెత్తిస్తున్నాయి. రెండు, మూడు రోజులుగా సాధారణం కన్నా మూడు, నాలుగు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగాయి. రానున్న రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. రెండు రోజులుగా జిల్లాలోని అత్యధిక ప్రాంతాల్లో 36 నుంచి 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధ, గురువారాల్లో 36డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా ఆదివారం ఏకంగా 38 డిగ్రీలు చేరింది.

తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలపై విపత్తుల శాఖ అలర్ట్స్ జారీ చేసింది. ఈ ఏడాది ఉష్ణోగ్రతలతో పాటుగా వడగాలుల ప్రభావం కూడా ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తోంది. కూలీలు ఉదయం పూటే పనులు పూర్తి చేసుకొని మధ్నాహ్నానికి ఇళ్లకు చేరుకోవాలని పేర్కొంది. గర్భిణులు..బాలింతలు..చిన్న పిల్లలు..సీనియర్ సిటిజన్స్ చాలా జాగ్రత్తగా ఉండాలని అప్రమత్తం చేసింది. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించింది. డీ హైడ్రేషన్ నుంచి బయటపడేందుకు తగిన మోతాదులో పానీయాలు తీసుకోవటం అవసరమని పేర్కొంది. ఇంట్లో తయారు చేసుకున్న లస్సీ, ఓరల్ డీ హైడ్రేషన్ ద్రావరణం, నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటివి తాగాలని విపత్తుల శాఖ సూచిస్తోంది. అన్ని జిల్లాల యంత్రాంగాలకు అధిక ఉష్ణోగ్రతలు..వడగాలులపై నాలుగు రోజుల ముందే సూచనలు జారీ చేస్తామని విపత్తుల శాఖ స్పష్టం చేసింది. ఏప్రిల్..మే నెలల్లో వేసవి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో అప్రమత్తంగా ఉండకపోతే సమస్యలు తప్పవని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

విజృంభిస్తున్న.. భానుడు..!

• వివరాలు 2లో

కర్నూలు, ప్రభాతవార్త :

- 38 డిగ్రీలు దాటుతున్న ఎండలు
- ఈ మాసాంతానికి 48 డిగ్రీలకు పెరిగే అవకాశం
- ఒక వైపు వడగాల్పులు, వడగండ్ల వానలు

నంద్యాల ఎన్నికల బరిలో.. వెనకబడ్డ భాజపా..!?

- నడిపించే నాయకుడు లేక చుక్కానిలేని నావలా...
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏవరిదారి వారిదే..!

"ఎందుకో నాన్న వెనుకబడ్డాడు' అంటూ ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి చేసిన వ్యాఖ్యలు సరిగ్గా నంద్యాల నియోజకవర్గం భాజపాకు సరిపోతుంది. దేశ రాజకీయాల్లో భారతీయ జనతాపార్టీ (భాజపా) ఒక బ్రాండ్. కేవలం రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమైన భాజపా హవా నేడు ఈశాన్య, ఉత్తరాది రాష్ట్రాల్లో ఒకటి రెండు మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల్లో అధికారం చేపట్టగా దక్షిణాధిలో మాత్రం కర్ణాటక రాష్ట్రంలో మాత్రమే అధికారం చేజిక్కుంది. మిగిలిన రాష్ట్రాలల్లో జరిగే ఎన్నికల్లో గెలిచి పాగా వేయాలని పథక రచన చేస్తున్న భాజపాకు ఏపీల్లో మాత్రం అధికారం అందని ద్రాక్షగా మారింది. ముఖ్యంగా రాయలసీమలోని ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో బరిలో ఉన్నట్లా... లేనట్లా అన్న సందేహం కలిగేలా ఉంది. కర్నూలు జిల్లాలో కాస్తాకూస్తో రంగంలో ఉన్నప్పటికి నంద్యాల నియోజకవర్గం, నంద్యాల జిల్లా పరిధిలోని నియోజకవర్గాలలో నడిపించే నాయకులు లేక చుక్కాని లేని నావాలాగా తయారైంది.

నంద్యాల టెక్కె ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకోవడం అటు ఉంచితే చాలా వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు నాయకులే లేకపోవడం విశేషం. అధికారంలో ఉన్న ప్రభుత్వ తప్పులను ఎండగట్టేందుకు ఒక్క నాయకుడు కూడా ముందుకు రావడం లేదు. తెదేపా, కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే ప్రభుత్వ విధానాలను విమర్శిస్తున్నాయి. నంద్యాల నియోజకవర్గంలో ఆర్ఎస్ఎస్, సంఘ్‌పరివార్‌ల ప్రాబల్యం బలంగా ఉన్నప్పటికి ఎన్నికలు వచ్చే సమయానికి ఓట్ల రూపంలో మలుచుకోవడంలో భాజపా నాయకత్వం చతికిలపడుతోంది. ముఖ్యంగా నంద్యాల నియోజకవర్గంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు భాజపా నాయకులు ముందుకు వస్తారో... లేదో మరి. కేవలం పొత్తుల మీదనే ఆధారపడి ఉండడంతో అసలు పోటీలో ఉంటుందో లేదో చెప్పలేం. ఒకవేళ పోటీ చేయాలిస వస్తే పార్టీని తన భుజస్కంధాలపై మోసే నాయకుడే కరువయ్యాడు. నియోజకవర్గ, జిల్లా ఇంచార్జిలు ఉన్నప్పటికి కింది స్థాయి నాయకులను కలుపుకుని ముందుకు వెళ్లే పరిస్థితి అయితే కనపడడం లేదు. గతంలో నంద్యాలలో జరిగిన పురపాలక ఎన్నికల్లో కౌన్సిలర్ల వరకు మాత్రమే పోటీ చేసి ఒకటి రెండు స్థానాల్ల మాత్రమే విజయం సాధించిన భాజపా అభ్యర్థులు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం సత్తాను చాటలేక పోయారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కనీసం డిపాజిట్లు కూడా పొందలేక పోవడం విశేషం.

• వివరాలు 2లో

థ్యాంకు సిఎం జగనన్న..

- 'వాల్మీకుల మహాసభలో నినాదాల హోరు
- భారీగా తరలివచ్చిన ఉమ్మడి కర్నూలు జిల్లా వాల్మీకులు
- చంద్రబాబుది ఓటు బ్యాంకు, జగన్ ది చిత్తశుద్ధి
- ఎస్టీ హోదా వచ్చాక ప్రతి వాల్మీకి ఇంట్లో జగన్ ఫోటో
- మంత్రి గుమ్మనూరు జయరాం, మేయర్ బి.వై. రామయ్య

కర్నూలు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వాల్మీకుల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, వైయస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బి.వై. రామయ్య ఉద్ఘాటించారు. గత నెల 24న అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకి/బోయ కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానించి కేంద్ర ప్రబుత్వానికి పంపిన రాష్ట్ర ప్రబుత్వానికి కృతజ్ఞతగా ఆదివారం కర్నూలులో తల పెట్టిన 'వాల్మీకుల మహాసభ' గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి భారీగా తరలివచ్చిన వాల్మీకులతో నగరం కిటకిటలాడింది. నగరం నడిబొడ్డున వాల్మీకులు 'థ్యాంకు జగనన్న' నినాదాలతో హోరెత్తించారు. మంత్రి గుమ్మనూరు, మేయర్ బి.వై. రామయ్యలతో పాటు ఎమ్మెల్సీ అలంపూర్ మధుసూదన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, వైసిపి పంచాయతీ రాజ్ జోనల్ ఇంచార్జ్ విరుపాక్షి హాజరయ్యారు. జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి శ్రీ కృష్ణదేవరాయల కూడలి వరకు ర్యాలీగా వచ్చి వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వేదికపై ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం సభను ప్రారంభించారు. 70 ఏళ్ళ వాల్మీకుల కలను సాకారం చేస్తున్నా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అండగా నిలబడదామని మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. వాల్మీకులను ఎస్టీ ఇవ్వడాన్ని ఇవ్వకపోవడాన్ని చంద్రబాబు ఓర్వలేక పోతున్నానని, అందరిని రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

• వివరాలు 2లో

వాల్మీకుల గుండెల్లో ముఖ్యమంత్రి జగన్..

- థ్యాంక్యూ సిఎం నినాదాలతో దద్దరిల్లిన కర్నూల్ : మంత్రి గుమ్మనూరు

ఆలూరు,ఏప్రిల్ 2,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వాల్మీకుల గుండెల్లో ఉన్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. ఆదివారం కర్నూలులో తల పెట్టిన వాల్మీకుల మహాసభకు ఆలూరు నియోజకవర్గం నుండి పెద్దఎత్తున వాల్మీకులు తరలివెళ్లడంతో కర్నూలు నగరం కిటకిటలాడింది. నగరం నడిబొడ్డున వాల్మీకులు థ్యాంక్యూ జగనన్న నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గత నెల 24న అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకి/బోయ కులస్తులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని తీర్మాణించి కేంద్రప్రభుత్వానికి పంపిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఆదివారం కర్నూలులో తలపెట్టిన వాల్మీకుల మహాసభ విజయవంతమైందన్నారు. ఆలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలల నుంచి పెద్దసంఖ్యలో వాల్మీకులు తరలివెళ్లారు.

వచ్చే ఎన్నికల్లో జగన్‌కు రుణపడి నిలబడదాం : 70ఏళ్ల వాల్మీకుల కలను సాకారం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చేసార్వత్రిక ఎన్నికల్లో అండగా నిలబడదామని మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. వాల్మీకులను ఎస్‌టి ఇవ్వడాన్ని,ఇవ్వకపోవడాన్ని చంద్రబాబునాయుడు ఓర్వలేక పోతున్నారని అందరిని రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్,ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి,దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, వాల్మీకులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు.

పేరేమో ప్రభుత్వ పాఠశాలలో ఉంటుంది.. చదివేదేమో ప్రైవేట్ పాఠశాల

- ఐఐఐటి కోర్సు కోసం అక్రమాలు.. కాసులకు కక్కతిపడ్డ సిబ్బంది
- 10వ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు

నంద్యాల విద్య, ఏప్రిల్, 2,ప్రభాతవార్తః జిల్లాలోని 29 మండలాల్లో పదవతరగతి పబ్లిక్ పరీక్షలు నేటి ప్రారంభం అవుతున్నాయి. జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కోసం 25,411 మంది విద్యార్థులు ధరఖాస్తులు చేసుకున్నారు. 125 సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. కొన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదివేవారిగా పేర్లు ఉన్నప్పటికి వారు ప్రైవేట్ పాఠశాలల్లో హాజరవుతూ ఉండడం విశేషం. ప్రభుత్వ నిబంధనల మేరకు ఐఐఐటి కోర్సులో చేరాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యధిక మార్కులు వచ్చిన వారికి అవకాశం ఉంటుంది. అయితే ఇక్కడే కొంతమంది జిల్లాలోని అయా పాఠశాలల సిబ్బంది కొంత అవకతవకలకు పాల్పడినట్లు సమాచారం. అందుతుంది. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతూ ప్రభుత్వ పాఠశాల నుంచి హాజరు పొందుతూ పదవతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు చాల మంది ఉన్నట్లు తెలుసోంది. కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఒప్పందాలు కుదుర్చుకొని మీ పిల్లలు మా పాఠశాలలోనే ఉంటారని కానీ ప్రభుత్వ పాఠశాల నుంచి చదివినట్లుగా మేం ఒప్పందం కుదుర్చుకుంటామని ఒక్కొక్క విద్యార్థికి రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నట్లు అరోపణలు వినిపిస్తున్నాయి. ఐఐఐటిలో సీటు రావాలంటే సామాన్యమైన విషయం కాదు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతూ 550 మార్కులుపైన విజయం సాధిస్తే అయా కులాల వారిగా రిజర్వేషన్ ప్రకారం సీటు లభిస్తుంది. దీనికోసం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కొంతమంది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఒప్పందం కుదుర్చుకున్నారని తల్లిదండ్రులు అరోపిస్తున్నారు. నంద్యాల, డోన్ డివిజన్‌పరిధిలోని కొన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇలాంటి సంఘటనలకు పాల్పడ్డారని కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు అరోపిస్తున్నారు. దీనిపై సమగ్ర దర్యాప్త జరిపితే అన్ని విషయాలు బయటకువస్తాయి. ఈఅంశంపై జిల్లా విద్యాశాఖాదికారి ఎం అనురాధను ప్రభాతవార్త వివరణ అడగ్గా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు వేసి ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నట్లుగా మాకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఇటువంటి పొరపాట్లు ఎక్కడైనా జరిగివుంటే మాదృష్టికి వస్తే మేం కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడమని ఆమె పేర్కొన్నారు.

రామాపురంలో భారీ చోరీ..!

- 63తులాల బంగారు, రూ.14లక్షల నగదు అపహరణ

అవుకు,ఏప్రిల్2,ప్రభాతవార్త: అవుకు మండలంలోని రామాపురం గ్రామంలో శనివారం రాత్రి భారీ చోరీ జరిగింది. వివరాల మేరకు రామాపురం గ్రామంలోని నాపరాళ్ల వ్యాపారి మల్లు వెంకటేశ్వరరెడ్డి తన కుటుంబంతో కలిసి శనివారం ఉదయం తిరుపతికి వెళ్లారు. ఆదివారం మల్లు వెంకటేశ్వరరెడ్డి తిరుపతి నుండి తన గుమస్తాకు ఫోన్‌చేసి తన ఇంటి దగ్గరకు వెళ్లి చూడమని చెప్పగా గుమస్తా వచ్చి ఇంటిని గమనించగా ఇంటికి వేసిన తాళం పగలగొట్టడం గమనించి యజమానికి సమాచారం ఇవ్వడంతో మల్లు వెంకటేశ్వరరెడ్డి హడావుడిగా రామాపురం గ్రామానికి చేరుకుని ఇంట్లో ఉన్న బీరువాను గమనించగా 63తులాల బంగారు,రూ.14లక్షల నగదును అపహరించినట్లు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఇంట్లోని బీరువాను పరిశీలించారు. పోలీసులు పై అధికారులకు సమాచారం ఇవ్వగా క్లూస్‌టీమ్ ఘటన స్థలానికి చేరుకుని ఫింగర్ ప్రింట్స్,ఫుడ్ ప్రింట్స్‌లను సేకరించారు. మల్లు వెంకటేశ్వరరెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్ఐ జగదీశ్వరరెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేటి నుంచే పదవతరగతి పరీక్షలు

- అన్ని ఏర్పాట్లు పూర్తి

నంద్యాల విద్య, ఏప్రిల్ 2, ప్రభాతవార్తః
నేటి నుంచి జరిగే పదవతరగతి పబ్లిక్‌పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ సారధ్యంలో ఎలాంటి అవకతవకలకు అస్కారం లేకుండా పరీక్షలను పకడ్బందిగా నిర్వహించేందుకు 125 పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో పరీక్ష పేపర్ బయటకు వెళ్లి మాస్ కాపీయింగ్‌కు పాల్పడ్డారని జిల్లాలోని 18 మంది ఉపాధ్యాయులను సస్పెండ్ చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేసిన సంఘటనలున్నాయి. ఈసారి పదవతరగతి పరీక్షల్లో ప్రశ్నపత్రం బయటకు వెళ్తె ఆది ఏ కేంద్రం, ఏ రూం, ఏ ఇన్విజిలేటర్ నుంచి వెళ్లిందే కనుక్కునే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏర్పాటు చేశారు. దీని వల్ల ఇన్విజిలెటర్ చాల అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుంది. మీ ఉద్యోగం కన్నా ఏది ఎక్కువ కాదు, మీమీద అధారపడ్డ కుటుంబ సభ్యులకన్నా ఏది ఎక్కువ కాదు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడ వారు స్వతాహాగా రాసుకునేలా ప్రొత్సహించాలి, భాగ చదువుకొని స్వతంత్రంగా రాయాలని, కాపీలు వద్దని చెప్పండి. ఉత్తమ పౌరులుగా అందించెందుకు తల్లిదండ్రుల కృషి ఎంతో ఉందన్నారు. జిల్లాలో 25,411 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని వీరంతా 8.30 గంటల కల్లా పరీక్ష కేంద్రంలో ఉండాలన్నారు. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచిలు, విద్యార్థులు, ఇన్విజిలెటర్లు ఏవరు తీసుకెళ్ళకూడదు. ప్రశ్నపత్రంపై 7 అంకెల ప్రత్యేక కోడ్ ఉంటుంది. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌తోపాటు జిరాక్స్ సెంటర్లు, ఇంటర్‌నెట్‌షాపులు మూసివుంచేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలి. చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంట్ అధికారులు, ఇన్విజిలెటర్లు, ఎంఇఓలు పరీక్షలను అప్రమత్తతో నిర్వహించాలని ఎలాంటి పొరపాట్లకు తావ్వు ఇవ్వకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

విజృంభిస్తున్న భానుడు

తరువాయి.. ఉదయం ఎనిమిది కాకముందే, ఎండలతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. కొన్ని ప్రాంతాలలో అప్పుడే ఉష్ణోగ్రతలు దాదాపు 40 డిగ్రీలకు చేరుతున్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే ముందుముందు ఇంకెలాంటి పరిస్థితి ఉంటుందో అని జనం భయపడుతున్నారు. ఈ వేసవి చాలా వేడిగా ఉండబోతోందని అంచనాలు సూచిస్తున్నాయి వాతావరణ సంస్థల నివేదికలు. సాధారణంగా మార్చిలో ఉండాల్సిన ఉష్ణోగ్రతలతో పోలిస్తే ఉత్తర, పశ్చిమ భారతదేశంలో సగటున 5 నుంచి 11 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు కనిపిస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు గతంతో పోలిస్తే దిల్లీలో 9 డిగ్రీలు, ముంబయిలో 6 డిగ్రీలు అధికంగా రికార్డవుతున్నాయి. మహారాష్ట్రలోని తీర ప్రాంతాలు , గుజరాత్‌లోని బుజ్‌లో ఇప్పటికే హీట్ వేవ్ అలర్ట్ జారీ చేశారు. దిల్లీలోనూ రానున్న రోజుల్లో ఇదే పరిస్థితి ఉండవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. గ్లోబల్ వార్మింగ్, యాంటీ సైక్లోన్స్ ఎఫెక్ట్, ఎల్‌నినో, లానినా. ఐఎండీ చెబుతున్న దాని ప్రకారం, దక్షిణ గుజరాత్‌లోని యాంటీ సైక్లోన్ కూడా ప్రస్తుత హీట్ వేవ్‌కి ఓ కారణం. మరోవైపు మహారాష్ట్ర, గోవా చుట్టుపక్కల కొంకణ్ తీరం వద్ద వీస్తున్న బలహీనమైన గాలులు కూడా ఈ యాంటీసైక్లోన్‌ను ప్రభావితం చేస్తున్నాయి. ఎల్‌నినో అంటే అసాధారణమైన ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. అదే లానినా అంటే చలి గాలులు ఎక్కువగా వీస్తాయి. సాధారణంగా భారత్‌లో ఎల్‌నినో సంవత్సరంలో వర్షపాతం తగ్గుతూ ఉంటుంది. 2018లో దేశంలో చివరగా ఎల్‌నినో పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ఈ ఏడాది ఎల్‌నినో ముప్పు పొంచి ఉండటంతోనే ఫిబ్రవరిలోనే వేడికి జనం అల్లాడిపోయారని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు. ఇప్పటికే భూతాపం పెరగడం , భూమధ్య రేఖ వెంబడి పసిఫిక్ మహాసముద్రంలో వేడెక్కుతున్న సముద్ర ఉపరితలాన్ని ఎల్ నినో సంకేతాలుగా భావిస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా సాధారణంగా ఇలాంటి హీట్ వేవ్ నాలుగేళ్ల కొకసారి కనిపించవచ్చని పరిశోధనలో తెలిసింది. హీట్ వేవ్స్ పెరిగేకొద్ది వ్యవసాయం, టూరిజం, మత్స్యకార పరిశ్రమ, ఇలా అనేక రంగాలపై దీని ప్రభావం పడుతుంది. పంటల దిగుబడులు తగ్గిపోతాయి. భూతాపాన్ని ఒకటిన్నర డిగ్రీలు తగ్గించే దిశగా అంతర్జాతీయ సదస్సుల్లో అనేక నిర్ణయాలు తీసుకుంటున్నారు.

నంద్యాల ఎన్నికల బరిలో..వెనకబడ్డ భాజపా..!?

తరువాయి.. ఇక నంద్యాల జిల్లా పరంగా చూస్తే కేవలం ఆళ్లగడ్డలో మాత్రమే భాజపా అభ్యర్థిగా భూమా కిశోర్‌రెడ్డిని ఎన్నికల బరిలో నిలిపే అవకాశం ఉంది. మిగతా అసెంబ్లీ నియోజకవర్గాల్లో భాజపా తరుపున పోలీ చేసేందుకు ఇంతవరకు ఎవరు ముందుకు వచ్చిన దాఖలాలు అయితే కనపడడం లేదు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కిందిస్థాయి నాయకత్వం ఏవరి దారి వారిదే అన్నట్లుగా నడిపించే నాయకుడు లేక ఐక్యమత్య లోపంతో ఓట్లను సాధించుకోలేకపోవడం గమనార్హం. రాష్ట్రా అధినాయకత్వం 2024 ఎన్నికల్లో జనసేనతో కలుపుకుని ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించినప్పటికి ఇంతవరకు జనసేన నుండి ఎలాంటి సంకేతాలు రావడం లేదు. ఒక వేళ జనసేనతో పొత్తులు ఏర్పడితే నంద్యాల నియోజకవర్గంలో భాజపా పోటీ చేస్తుందో లేక జనసేన పోటీ చేస్తుందో కాలమే నిర్ణయిస్తుంది.

'వాల్మీకుల మహాసభలో నినాదాల హోరు

తరువాయి.. అటు ఎస్టీ ఎలాంటి అన్యాయం జరగకుండా, ఇటు వాల్మీకులకు న్యాయం చేస్తూ జోనల్ వ్యవస్థ ద్వారా సమన్యాయం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే, మంత్రి, 2 ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్, మేయర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఎడిసిసి చైర్మన్ ఇలా చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వాల్మీకులకు 105 పదవులు కేటాయించిన ఘనత వైయస్ జగన్ దే అన్నారు. వాల్మీకుల ఆరాధ్య దైవం జగన్ అని, వాల్మీకి మహర్షి తర్వాత జగన్ నే వాల్మీకులు ఆరాధిస్తున్నారన్నారు. త్వరలో వాల్మీకులకు ఎస్టీ హోదా లభిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి జగన్ లాంటి నాయకుడు రాష్ట్రంలో మరెవరూ లేరని, అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ ఆదర్శ ముఖ్యమంత్రిగా జగన్ నిలిచారన్నారు. రాష్ట్ర 70 ఏళ్ళ చరిత్రలో హేమాహేమీలు ఎందరూ ఉన్నా వాల్మీకుల గోడు పట్టించున్నా, కేవలం ముఖ్యమంత్రి అయిన మొదటిసారే వాల్మీకులకు న్యాయం చేస్తున్నారని కొనియాడారు. వాల్మీకులను అన్ని విధాలా ఎదిగేలా చేస్తున్నా సిఎం జగన్ మోహన్ రెడ్డి వాల్మీకుల పక్షపాతి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చగలిగే సత్తా జగన్ కే ఉందన్నారు. చంద్రబాబు రెండుమూడు పదవులతో వాల్మీకులకు సరిపెట్టెవాడని, కానీ జగన్ దానికి భిన్నంగా వాల్మీకులను అన్ని పదవుల్లో సుముచిత స్థానం కల్పించారన్నారు. కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు నారయణ, గుమ్మనూరు శ్రీనువాసులు, తనయుడు ఈశ్వర్, నాయకులు మల్లికార్జున, ఎల్.వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, లోకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారందరికి అండగా ఉంటాం

– వైసీపీ సీనియర్ నాయకులు బాబుల్‌రెడ్డి

బేతంచెర్ల,ఏప్రిల్2,ప్రభాతవార్త: మండల పరిధిలోని ముద్దవరం గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం వైసీపీ సీనియర్ నాయకులు బాబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బాబుల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోపాటు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిలు నియోజకవర్గ అభివృద్ధిని కనివిని ఎరుగని రీతిలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు.ఇలాంటి అభివృద్ధికి తోడ్పాటుగా ప్రతిపక్ష పార్టీతోపాటు ఇతర పార్టీల నుంచి వచ్చే వైఎస్సార్‌సీపీలో చేరే ప్రతిఒక్కరికి తమతోపాటు పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు.అనంతరం ముద్దవరం నుంచి వచ్చిన టీడీపీ నాయకులు,కార్యకర్తలను బుగ్గానిపల్లె మధు మద్దిలేటిస్వామి ఆధ్వర్యంలో బాబుల్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మనీష్ నాయుడు,బలిమి శేఖర్,అంబాపురం రాజశేఖర్,కోటిరెడ్డి,రమేష్,రవికుమార్,పాశం హరికృష్ణతోపాటు పలువురు చేరారు.

ఉపాధ్యాయులకు అన్యాయం జరిగితే పదవతరగతి మూల్యాంకన విధులను బహిస్కరిస్తాం

– జిల్లాలోనే మూల్యాంకన కేంద్రాలను ఏర్పాటు చేయాలి

నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: ఉపాధ్యాయులను కించపరుస్తు పోలీసు స్టేషన్లలో, తహశీల్దార్ కార్యాలయాల్లో ఉంచుతామంటూ రక రకాలుగా సతాయిస్తున్న ప్రభుత్వ అధికారులపై నిరసన వ్యక్తం చేస్తు రాబోయే పదవతరగతి మూల్యాంకనాన్ని బహిస్కరిస్తామని ఎస్టీయు రాష్ట్ర సహాధ్యక్షులు సోమేసుల చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం ఎస్టీయు భవన్‌లో జిల్లా అధ్యక్షులు అజాం బేగ్, రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వీనర్ గిరిబోయిన నాగేంద్ర కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గత ఏడాది పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడ్డారన్న అరోపణలతో సస్పెండ్ అయి క్రిమినల్ కేసులు నమోదుచేసుకొని మానసిక వ్యధ అనుభవిస్తున్న ఉపాధ్యాయులకు తిరిగి వారిని పరీక్ష సమయంలో పోలీస్‌స్టేషన్‌లో, తహశీల్దార్ కార్యాలయంలో కూర్చోవాలని చెప్పడం ఉపాధ్యాయులను అవమానించడమే అన్నారు. ఈ ఉత్తర్వులను రద్దుచేయాలని వారు డిమాండ్‌చేశారు. పదవతరగతి మూల్యాంకన కేంద్రాన్ని కొత్త జిల్లా నంద్యాలలో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సాధారణ బదిలీలకు సంబంధించి అనేక కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించి వేసవి సెలవుల్లో బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు యల్లా సుబ్బయ్య, నరసింహారావు, ప్రసాద్, రంగస్వామి, శ్రీనివాసులు తిరుపతయ్య, నాగేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్ననే మా భవిష్యత్ పై ఐప్యాక్ టీమ్ అవగాహన

బేతంచెర్ల,ఏప్రిల్2,ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రీకారం చుట్టిన జగనన్ననే మా భవిష్యత్ కార్యక్రమం పై ఐప్యాక్ టీమ్ ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం నందు అవగాహన కల్పించింది.ప్రజల్లోకి జగనన్ననే మా భవిష్యత్ అనే కార్యక్రమాన్ని ఎలా తీసుకువెళ్లాలి అనే దాని పై కన్వీనర్లకు వివిధ సూచనలు,మెళకువలను వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బాబుల్‌రెడ్డి,మండలంలోని కన్వీనర్లు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీల్లో విజేతలుగా కొత్తూరు వృషభరాజములు

బేతంచెర్ల,ఏప్రిల్2,ప్రభాతవార్త: శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతి తిరుణాల సందర్భంగా ఆదివారం స్థానిక శేషారెడ్డి హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన బండలాగుడు పోటీల్లో పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి వృషభరాజములు విజేతలుగా నిలిచాయి. ముందుగా బండలాగుడు పోటీ లను ఆలయ కమిటీ ప్రతినిధి గౌరు ఉసేన్‌రెడ్డి,మల్లు ఉసేన్‌రెడ్డిలు ప్రారంభించారు.12జతల వృషభరాజములు విజయం కోసం హోరాహోరీగా పోరాడాయి.ఇందులో కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి వృషభరాజములు మొదటిస్థానంలో నిలిచి రూ.50వేలు,ప్యాపిలి మండలం గుడిపాడు రాగులు వెంకటరామిరెడ్డి వృషభరాజములు రెండవ స్థానంలో నిలిచి రూ.40వేలు,తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూలు జిల్లా రామవరం గ్రామానికి చెందిన బీరం సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి వృషభరాజములు మూడవ స్థానంలో నిలిచి రూ.30వేలు,సంజామల మండలం చిన్నకానాల గ్రామం గుండం చెన్నారెడ్డి వృషభరాజములు నాల్గవ స్థానంలో నిలిచి రూ.20వేలు,నాగర్ కర్నూలు జిల్లా రామవరం గ్రామానికి చెందిన అనన్యరెడ్డి వృషభరాజములు ఐదవ స్థానంలో నిలిచి రూ.10వేలు కేసవం చేసుకున్నాయి.బేతంచెర్ల మండలం బలపాలపల్లె గ్రామానికి చెందిన మంత్రి సురేష్ వృషభరాజములకు ప్రోత్సాహక బహుమతిని అందజేయడం జరిగింది.విజేతలకు దాతలు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా అన్నారావు,ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆంతరంగిక ఆత్మపరిశీలన చేసుకోవాలి

– హైదరాబాద్ కతోలిక ప్రసంగీకురాలు శ్రీమతి తుల్వమేరీ రాజశ్రీ

ఆదోనిలీగల్, ఏప్రిల్02, ప్రభాతవార్త ; ఆధ్యాత్మిక జీవితంతో పాటు ప్రతిఒక్కరు ఆంతరంగిక ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కతోలిక ప్రసంగీకురాలు శ్రీమతి తుల్వమేరీ రాజశ్రీ అన్నారు. ఆదోని పట్టణంలోని మండిగిరి బాలయేసు చర్చిలో విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు ఆధ్వర్యంలో తవస్సు కాలాన్ని పురస్కరించుకుని సువార్త మహాసభలు మూడు రోజులపాటు నిర్వహించారు. మొదటి రోజులో భాగంగా ప్రసంగీకురాలు మాట్లాడారు. హృదయ పరివర్తన కలిగి ఆధ్యాత్మికశక్తిని కలిగియుండాలన్నారు. దేవునికి దగ్గరగా ఉన్నప్పుడే మానవ జీవితం సాఫీగా, భద్రంగా కొనసాగుతుందన్నారు. ఏకాంత ప్రార్థన కూడా అవసరమన్నారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల నుంచి క్రైస్తవులు, క్రైస్తవేతరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మొరుసు దందా పట్టించుకోని అధికారులు

బండిఆత్మకూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్తః బండిఆత్మకూరు మండల పరిధిలో కుందూనది నుంచి అక్రమంగా మొరుసు తరలిస్తు ప్రభుత్వ ఆదాయనికి గండికోడుతున్నారు. కుందూనది నుంచి మొరుసు అక్రమంగా యద్దేచ్ఛగా తవ్వకాలు జరుగుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. శనివారం పట్టపగలే జేసిబిల సహాయంతో కుందూనదిలో మొరుసు తవ్వి ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. రోజు రాత్రి 10.30 గంటల నుంచి 4 గంటల వరకు అక్రమంగా మొరుసు తరలిస్తున్నా అధికారులు మాత్రం ఇటువైపు చూడడం లేదన్నారు. పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా మొరుసును తరలించినా రెవిన్యూ, పంచాయితీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులకు ముడుపులు ముడుతున్నాయా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాజకీయ పలుకుబడి అధికారుల అండదండలతో ఇసుక అక్రమంగా తరలిస్తు ఆదాయవనరుగా మార్చుకున్నారని చర్చించుకుంటున్నారు. మండల కేంద్రంలో పంచాయితీ కార్యాలయం కూత వేటు దూరంలో డంప్ చేసుకొని కావాల్సిన వారికి ట్రాక్టరు రూ.500 నుంచి రూ.800ల వరకు అమ్ముతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. మొరుసు అక్రమ రవాణా అరికట్టడంలో మండల అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే అద్దం పట్టినట్లు కనిపిస్తోంది. నందా్యల జలవనరుల శాఖ అధికారి ఎఇ వెంకటేశ్వర్లును ప్రభాతవార్త వివరణ కోరగా కుందూనది నుంచి ఇసుక తరలింపుకు ఏవరికి అనుమతి ఇవ్వలేదని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా మా దృష్టికి రాలేదని రెవిన్యూ, పంచాయితీ, పోలీస్‌శాఖ వారికి అక్రమ ఇసుక రవాణా అరికట్టె బాధ్యత ఉందన్నారు. అక్రమ ఇసుక రవాణాపై ఏ శాఖ చర్యలు తీసుకోలేదని ప్రజలు, ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అదికారులు జిల్లా కలెక్టరు స్పందించి అక్రమంగా కుందూనది నుంచి ఇసుక తరలిస్తున్న వారిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, రాజకీయ నాయకులకే మాత్రమే ఇసుక లభిస్తుందని సామాన్య ప్రజలకు లభించడం లేదని ఇసుక అందరికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈతంతు తహాశీల్దార్‌కు, పంచాయితీ అధికారులకు, ఎస్ఐకి తెలిసినా పట్టించుకోవడం లేదనే అరోపణలున్నాయి.

ఆర్ఎస్ రంగాపురంలో 3వ తేది నుండి 6వ తేది వరకు శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణమహోత్సవ తిరుణాల

బేతంచెర్ల,ఏప్రిల్2,ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో కొలువైన శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణమహోత్సవ తిరుణాల ఈనెల 3వ తేది నుండి 6వ తేది వరకు అంగరంగ వైభవంగా జరగనున్నట్లు ఆలయ నిర్వాహకులు,గ్రామపెద్దలు తెలిపారు.3వ తేది ఉదయం 11.55గంటలకు సీతారాముల కల్యాణం,మధ్యాహ్నం భక్తాదులకు శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయం వారిచే అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.అదే రోజు రాత్రి భక్తుల కాలక్షేపానికి పాటల కచ్చేరి ఉంటుందన్నారు.4వ తేది స్వామివారికి ప్రత్యేక పూజలు,రాత్రి సీతారామాంజనేయ చెక్కభజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.5వ తేది స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలతోపాటు రథోత్సవం,రాత్రి 9గంటలకు హనుమద్వాహ వాహన గ్రామోత్సవం ఉంటుందన్నారు.6వ తేది వసంతోత్సవంతో స్వామివారి ఉత్సవాలు ముగియనున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా న్యూకేటగిరి బండలాగుడు పోటీలను 4వ తేది నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇందులో గెలుపొందిన వృషభరాజములకు వరుసగా రూ.50వేలు,రూ.35వేలు,రూ.20వేలు,రూ.10వేలు,రూ.5వేలు బహుమతులు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.ఈ తిరుణాల మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిఅమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

ఘనంగా ధరణిరెడ్డి జన్మదిన వేడుకలు

మంత్రాలయం,ఏప్రిల్ 2,ప్రభాతవార్త: వైసిపి యువజన నాయకులు వై.ధరణిరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోఘనంగా జరిగాయి.వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాఘవేంద్ర సర్కిల్‌లో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.అభిమానులకు,కార్యకర్తలకు కేక్ తినిపించి ధరణిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గ్రామ శివారులో ఉన్నవృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,సర్పంచ్ భీమయ్య,పట్టణ కార్యదర్శి అశోక్‌రెడ్డ,వైస్ ఎంపిపి రాఘవేంద్ర,ఉప సర్పంచ్ పరమేష్,ఎంపిటిసి వెంకటేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టలాదివారం

– హాజరైన క్రైస్తవ భక్తులు – భక్తిశ్రద్ధలతో శాంతియాత్ర

గడివేముల, ఏప్రిల్02, ప్రభాతవార్త ; గడివేముల ండలవ్యాప్తంగా ఆదివారంనాడు మండలంలోని అన్ని చర్చిలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా మానుకొమ్మల (మట్టల) ఆదివారం నిర్వహించారు. అన్ని చర్చిలలో ఉదయం నుంచే ఈత, కొబ్బరి చెట్టు కొమ్మలతో క్రైస్తవులు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. మ్రాను కొమ్మలతో ప్రదర్శనలు చేపట్టారు. ప్రతి యేటా ఈస్టర్‌కు ముందు వచ్చే ఆదివారాన్ని మట్టల ఆదివారంగా పాటిస్తుంటారు. క్రీస్తు ప్రభుత్వఉను దేవుని కుమారునిగా, శాంతి దూతగా సర్వమానవాళికి రక్షకుడిగా అంగీకరిస్తూ బెతానియా గ్రామం నుంచి యెరుషలేము వరకు గాడిదపై నగర పురవీధుల్లో ఊరేగించినట్లు బైబిల్ చెబుతోంది. ఆ ఊరేగింపులో ఆయనను శాంతిదూతగా, దేవునిగా అంగీకరిస్తూ వస్త్రాలను పరిచి చేతిలో మానుకొమ్మలతో ఊరేగింపు నిర్వహిస్తారని ప్రతీతి. భక్తిశ్రద్ధలతో ఏబీఎం చర్చి పాస్టర్ పల్లె ప్రసంగి ఆధ్వర్యంలో క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించి ఈదులరాజా హోసన్నా దావీదు తనయా హోసన్నా అంటూ స్తుతిస్తూ మట్టల ఆదివారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సంఘ కాపరి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా యువనేత ధరణిరెడ్డి జన్మదిన వేడుకలు

– ఆలయాల్లో పూజలు చేసిన నాయకులు

కౌతాళం, ఏప్రిల్02, ప్రభాతవార్త ; మండలకేంద్రమైన కౌతాళంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తనయుడు, యువనేత ధరణిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం దేశాయి సైన్యం ఆధ్వర్యంలో దేశాయి ప్రహ్లాద ఆచారి అధ్యక్షతన మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తల సమక్షంలో ధరణిరెడ్డి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఖాదర్‌లింగస్వామి దర్గాలో ప్రత్యేక ఫాతేహా నిర్వహించి ధరణిరెడ్డి ఆరోగ్యంగా బాగుండాలని, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పూజలు చేశారు. ఈ సందర్భంగా దేశాయి ప్రహ్లాద్ ఆచారి మాట్లాడుతూ మంచికి మారుపేరుగా, తండ్రికి తగ్గ తనయుడిగా, యువనేతగా ధరణిరెడ్డి ప్రజల్లో సుస్థిర స్థానాన్ని సంపదించుకున్నాడన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులు ధరణిరెడ్డి ఎల్లప్పుడూ మెండుగా ఉంటాయన్నారు. అనంతరం కేక్ కటింగ్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్ దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, సౌద్రి బసవరాజు, సక్రి తిక్కయ్య, సమ్మద్, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం

నందికొట్కూరు,ఏప్రిల్ 2,ప్రభాతవార్త: పట్టణంలోని మౌంట్ ఆలివ్ బాప్టిస్ట్ చర్చ్ నందు మట్టల ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ఉదయం పాస్టర్ రాజేష్ ఆధ్వర్యంలో మట్టలతో దేవుడుని స్తుతిస్తూ చర్చ్ చుట్టు దేవుని పాటలు పాడుతు ప్రదక్షణలు చేశారు. గుడ్‌ఫ్రైడే సంధర్భంగా 40 రోజులు ఉపవాసాలు ఉంటు ప్రత్యేక పార్థనలతో మట్టల ఆదివారం నిర్వహించారు.చర్చ్ అధ్యక్షులు ప్రసాద్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

నేడే స్పందన కార్యక్రమం

నంద్యాల, ఏప్రిల్, 2,ప్రభాతవార్తః ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం 3వ తేది నంద్యాల పట్టణంలోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ తెలిపారు.స్పందన కార్యక్రమానికి ఉదయం 9.30 గంటలకు జిల్లా అధికారులందరు కలెక్టరు కార్యాలయంలో హాజరుకావాలని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్‌స్థాయిలో యధాతదంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

నిద్రమత్తులో మండల విద్యా శాఖ

మద్దికెర,ఏప్రిల్ 2,ప్రభాతవార్త : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో విద్యా శాఖకు అత్యధిక బడ్జెట్ కేటాయించి పాఠశాలల రూపురేకలు మార్చిన ఘనత సిఎం జగనన్నది. పాఠశాలలో మౌలిక వసతులు,సిబ్బంది,మద్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలకు రూపురేకలు మార్చిన ఘనత వైఎస్సార్ ప్రభుత్వానిది. ప్రభుత్వం బాగానే ఉన్నా మండల కేంద్రంలో విద్యా శాఖ నిద్రమత్తులో ఊగిసలాడుతుంది. మండల విద్యాధికారి ఇప్పటికే కనిపించడం లేదని పలు ప్రైవేటు,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు చెప్పకనే చెప్పారు. మద్యాహ్న భోజనం,రాగిజాం వంటి ప్రభుత్వ పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి మండల విద్యాధికారికి సమయం లేదు కాబోలు. ఇదిలా ఉండగా పది పరీక్షలు ప్రారంభమవుతున్నాయి.విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎక్కడ కూడా ప్రచారం నిర్వహించలేదు. ఈ మద్య కాలంలోనే పేద విద్యార్థులకు ఉచిత ప్రైవేటు విద్య ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ మండల అధికారి మాత్రం నాకేమీ తెలియదన్నట్లుగా వ్యవహరించడం గమనార్హం. ప్రభుత్వ విద్యాహక్కు చట్టంలోని 25 శాతం సీట్లు సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన పిల్లల కోసం ప్రైవేటు ఆన్ ఎయిడెడ్ స్కూళ్లలో సీట్లు కేటాయించబడ్డాయని నోటిఫికేషన్ జారీ అయినప్పటికీ మండల అధికారం ప్రచారం నిర్వహించకపోవడంపై విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఒంటిపూట బడులపై సమాచారం ఇవ్వడం లో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో విద్యార్థులు అయోమయానికి గురయ్యారు.

బండలాగుడుపోటీల్లో ప్రథమస్థానంలో తుమ్మలూరు వృషభరాజములు

పగిడ్యాల, ఏప్రిల్ 2,ప్రభాతవార్త

శ్రీరామనవమి పండుగ సందర్భంగా పగిడ్యాల జెడ్పీపాఠశాల మైదానంలో నిర్వహించిన 6పళ్ల వృషభరాజముల బండలాగుడు పోటీలను మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ శేషన్న దాతలు ప్రారంభించారు. గెలుపొందిన వృషభరాజముల యజమానులకు దాతల చేత నగదు బహుమతులను అందజేసినట్లు రైతు కమిటీ సభ్యులు అదివారం తెలిపారు. వృషభరాజముల బలప్రదర్శన పోటీల్లో ప్రథమస్థానంలో పాములపాడు మండలం తుమ్మలూరుకు చెందిన పల్లవి వృషభరాజములు 20 నిముషాల్లో 5662 అడుగుల దూరం బండలాగి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. త

లక్కీ టు బ్రదర్స్ పరామర్శించిన బీసీ సంఘం నాయకులు..

కర్నూలు క్రైమ్,ఏప్రిల్,02,ప్రభాతవార్త ః- లక్కీ టు బ్రదర్స్ పరిమర్శించిన బీసీ సంఘం నాయకులు ఇటీవల విజయవాడ నుండి హైదరాబాద్ కు వేళ్తు నందిగామ వద్ద కారు ప్రమదానికి గురైన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పీజీ రాంపుల్లయ్య యాదవ్ పీజీ నరహింహులు యాదవ్ కన్నా యాదవులను బీసీ సంఘం నాయకులు పుంగనూరు రామచంద్ర యాదవ్ అఖిల భారతీయ యాదవ్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు రామచంద్ర యాదవ్ బీసీ సంఘం సీనియర్ నాయకులు వీజీఆర్ నారగోని గా ండ్ల రామకృష్ణయ్య నెల్లూరు బీసీ సంఘం నాయకులు లీలా కృష్ణ యాదవ్ పుంగనూరు హరి యాదవ్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మల్లికార్జున యాదవ్ బీసీ ఎస్సీ ఎస్టీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ శేషఫణి యాదవ్ చైతన్య వ్యవస్థాపక అధ్యక్షులు కంది వరుణ్ కుమార్ యాదవ్ నంద్యాల నందికోట్కూరు యాదవ్ సంఘం నాయకులు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.లక్కీ టు కుటుంబం అంటేనే బీసీలకు అండగా ఉండే కుటుంబమని అలాంటి వారికి దేవుడు నిరంతరం వెంట ఉండి నడిపిస్తారన్నారు.అనంతరం కారు ప్రమాదానికి కారణాలను అడిగి తెలసుకున్నారు.లక్కీ టు సోదరులు ఆయురారోగ్యాలతో రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అలంకరించి బీసీలకు అండగా ఉండే కుటుంబంగా మరింత పేరు రావాలని వారు కోరారు.అనంతరం ముఖ్య అతిథులకు టిడిపి సీనియర్ నాయకులు పీజీ రాంపుల్లయ్య యాదవ్ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పీజీ నరసింహులు యాదవ్ తెలుగు యువత రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గోపినాథ్ యాదవ్ పిసిసి బ్యాంకు మాజీ డైరెక్టర్ లోకనాథ్ యాదవ్ ప్రదీప్ కుమార్ యాదవ్ కన్నా యాదవ్ ఘనంగా సన్మానించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు అండగా ఉంటామని చెప్పడం ఎంతో

సంతోషించ దగ్గ విషయం అన్నారు.దేవుడు ఆశీస్సులు అందరి అభిమానమే తమ ప్రాణాలను కపాడిందని వారు తెలియజేశారు.తమ కుటుంబం బీసీల కుటుంబంగా పేరు రావడం అందరూ సహకారంతోనే జరిగిందని పరామర్శించి వారందరికి వారు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

యువకుడు ఆత్మహత్య

మహానంది, ఏప్రిల్ 2, ప్రభాతవార్తః మహానంది మండలం బొల్లవరం గ్రామానికి చెందిన యువకుడు దాట్ల నాగేశ్వర్‌రావు (25) ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మద్యానికి బానిస అయిన యువకుడు తరచు డబ్బుల కోసం తల్లిని సతాయించడం, డబ్బులు లేవని చెప్పడంతో నేను చనిపోతానని బెదిరించి బయటకు వెళ్లి మద్యంలో పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గతనెల 31వ తేది ఆత్మహత్యకు పాల్పడి చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కోలుకోలేక శనివారం రాత్రి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా మట్టల ఉత్సవం

సిబెళగల్,ఏప్రిల్2,ప్రభాతవార్త: మండల కేంద్రమైన సిబెళగల్‌లో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని దేవుని మహిమకరంగా ఆదివారం ఘనంగా మట్టల ఉత్సవం క్రైస్తవ సోదరులు నిర్వహించారు.ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులు క్రీస్తు సువార్తను ప్రకటిస్తూ ఊరేగింపుగా గాడిద మీద హోసన్నా జయం,హోసన్నా జయం అంటూ ఊరేగింపు చేశారు.ఈ కార్యక్రమంలో సిబెళగల్ ఏబీఎం స్థానిక సంఘ కాపరి రెవరెండ్ కె.సొలోమోను,సంఘం సెక్రటరీ మరియు సంఘ పెద్దలు,సంఘ యవనస్తులు,మహిళలు పాల్గొన్నారు.

సర్కిల్ ఆఫీస్ వద్ద చలివేంద్రం ఏర్పాటు

బనగానపల్లె,ఏప్రిల్2,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయం వద్ద చల్లని మినరల్ వాటర్ చలివేంద్రాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు,వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి ఆదివారం ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా కాటసాని ఓబుళరెడ్డి మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంత ప్రజల కోసం,ఇటువైపుగా వెలుతున్న వాహనదారుల కోసం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్న నియోజకవర్గ యువ నాయకులు కాటసాని ఓబుళరెడ్డికి పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార య్రమంలో దొరస్వామి,వార్డుమెంబర్ సురేష్,గోరేసా తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ కౌనిల్సర్ మృతి

ఆదోని,ఏప్రిల్ 2,ప్రభాతవార్త : పట్టణంలోని 15వ వార్డు మాజీ కౌన్సిలర్ నథాడ్ కాతున్‌బీ(92) ఆదివారం అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. నథాడ్ కాతున్‌బీ 2014 నుండి 2019వరకు కౌన్సిలర్‌గా ఉండి ఆమె తనయుడు నథాడ్ ఇస్మాయిల్ సహకారంతో కాలనీలో రూ.65లక్షల నిధులతో నీటిపైప్‌లైన్లు,రోడ్లు, డ్రైనేజీ కాలువలు మంజూరు చేసి వార్డు అభివృద్ధికి పాటుపడింది. ఆమె మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

రాజకీయ మార్పు అవసరముంది

– రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు పుంగనూరు రామచంద్రయాదవ్

– డోన్‌లో బడుగు బలహీన వర్గాల చైతన్య సభ..

డోన్,ఏప్రిల్2,ప్రభాతవార్త : రాష్ట్రంలో రాజకీయ మార్పు అవసరముందని రాష్ట్ర బీసీ సంక్షేమసంఘం నాయకులు పుంగనూరు రామచంద్రయాదవ్ అన్నారు.డోన్ పట్టణంలో బడుగు బలహీనవర్గాల చైతన్య సభ ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా రామచంద్రయాదవ్ మాట్లాడుతూ బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ ఓట్లతో గద్దెనెక్కిన రాజకీయనాయకులు

మనల్ని అణగతొక్కుతూ ముందుకు వెళ్తున్నారన్నారు.మనం ఇప్పటికైనా మన హక్కుల కోసం ఎదురు తిరగక పోతే మన పిల్లలు రాజకీయ నాయకుల కింద బానిసలుగా మారిపోవాల్సి వస్తుందన్నారు. బడుగు,బలహీనవర్గాలన్నీ ఏకం కావాల్సిన ఆవశ్యకత ఏంతైనా ఉందన్నారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీలంతా ఏకమై పోరాటం చేద్దామన్నారు. అనంతరం ఆయన బీసీ సంఘం నాయకులు ఓబులాపురం ఎంపిటిసి సుధాకర్‌యాదవ్,ఆయన సోదరుడు గ్రామసర్పంచ్ రమణయాదవ్‌లను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.పలు విషయాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

వేంపెంట గ్రామంలో పాడిగేదెలు మృతి

పాములపాడు రూరల్,ఏప్రిల్2,ప్రభాతవార్త : మండల పరిధిలోని వేంపెంట గ్రామంలోని పాడిగేదెలు విషపుఆహారం తిని మూడు పాడి గేదెలు మృతిచెందగా,30 పశువులు అస్వస్థతకుగురయ్యాయి. సుంకులమ్మ కొట్టాలకు చెందిన రైతులు సంజీవరెడ్డి,బాబు,వెంకటస్వామికి చెందిన పాడిగేదెలు జొన్నపొలంలో నాముతిని అస్వస్థతకుగురయ్యాయి.గేదెలకు పశువైద్యాధికారి భాస్కర్ ఆధ్వర్యంలో వెలుగోడుకు చెందిన పశువైద్యఅంబులెన్స్ సిబ్బంది వైద్యచికిత్సలు అందించారు.

త్రాగునీటి సమస్యతలెత్తకుండా చర్యలుచేపట్టాలి

పాములపాడు,ఏప్రిల్2,ప్రభాతవార్త : వేసవి దృష్ట్యా మండల పరిధిలోని అన్నిగ్రామాల్లో త్రాగునీటిసమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని భారతీయ బహుజన్‌సమాజ్‌వాది పార్టీ నాయకులు లింగాలస్వాములు కోరారు. ఆదివారం మండపరిధిలోని భానకచర్లగ్రామంలోని మరమత్తుకు గురైన బోరును వారు పరిశీలించారు.వారు మాట్లాడుతూ గ్రామంలో రూ.23లక్షలతో చేపట్టిన ఇంటికిఇంటికి కొళాయి కనెక్షన్ల పనులు పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్రిబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు.ఎస్సీ కాలనీలో నీటిసమస్యతీవ్రతరంగా ఉందని అధికారులు సత్వరమే స్పందించి చర్యలుచేపట్టాలని కోరారు.కార్యక్రమంలో బియస్పీనాయకులు వెంకటరమణ,కురుమన్న,ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వరస్వామి మందిరానికి విరాళం

– ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

బనగానపల్లె,ఏప్రిల్2,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో గల వడ్డెపేటలో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కొరకు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రూ.65వేలు విరాళంగా ప్రకటించి ఆయన పర్సనల్ సెక్రటరీ తిమ్మయ్య ద్వారా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి చేతుల మీదుగా వడ్డెపేట గ్రామ పెద్దలకు ఆదివారం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పర్సనల్ సెక్రటరీ తిమ్మయ్య,గుండం శేషిరెడ్డి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అక్రిడేషన్ కమిటీల్లో ఏపిడబ్ల్యుజెఎఫ్‌కు ప్రాతినిత్యం ఉండేలా చూస్తాం

– మంత్రి గుమ్మనూరు జయరాం

కర్నూలు రూరల్,ఏప్రిల్ 2,ప్రభాతవార్త : ప్రభుత్వ అక్రిడేషన్‌లను జారీ చేసే కమిటీలో ఏపిడబ్ల్యుజెఎఫ్‌కు ప్రాతినిత్యం ఉండేలా చూస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. అక్రిడేషన్‌లను జారీ చేసే కమిటీలో ఏపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(ఏపిడబ్ల్యుజెఎఫ్)కు ప్రాతినిత్యం కల్పించాలని మంత్రి జయరాంకు ఏపిడబ్ల్యుజెఎఫ్ బృందం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏపిడబ్ల్యుజెఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర,సహాయ కార్యదర్శి శ్రీరాములు,జిల్లా నాయకులు చంద్రమోహన్,రాజశేఖర్ నాయుడు,ఉపాధ్యక్షులు విద్యాసాగర్,రమేష్,ఫోటో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన నాటి నుంచి ఏర్పాటైన అక్రిడేషన్ కమిటీలలో ఏపిడబ్ల్యుజెఎఫ్‌కు ప్రాతినిత్యం ఉన్నదని అతిపెద్ద సంఘంగా రాష్ట్రంలో వేలాదిమంది జర్నలిస్టు సభ్యులతో రాష్ట్రంలో ఉన్న 26జిల్లాలు మరియు నియోజకవర్గ కమిటీలతో ఫెడరేషన్ పని చేస్తుందన్నారు. జర్నలిస్టులకు అక్రిడేషన్‌లు జారీ చేసే కమిటీలకు సంబంధించి మార్చి 31న ఏపి ప్రభుత్వం జీఓ విడుదల చేసిందని ఆ అక్రిడేషన్ కమిటీల్లో జర్నలిస్టు సంఘం ప్రాధాన్యం ఉండడం తప్పనిసరి అని భావిస్తున్నామన్నారు. ఏపిడబ్ల్యుజెఎఫ్‌కు ప్రాతినిత్యం కల్పించేందుకు వీలుగా ప్రభుత్వం పునరాలోచించాలని సిఎం జగన్‌కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జర్నలిస్టులకు కల్పించే అక్రిడేషన్ కమిటీల్లో జర్నలిస్టు సంఘాలకు అవకాశం ఇవ్వడం వల్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించుటకు అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు మంత్రి జయరాం స్పందించి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా చర్చించి మాట్లాడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు శ్రీరామ్,మధు,చెన్నయ్య తదితరులున్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

పత్తికొండ,ఏప్రిల్ 2,ప్రభాతవార్త : చక్రాల గ్రామంలో నివసిస్తున్న వెంకటేష్ గత నెల 29వ తేదీ సాయంత్రం నుండి కనబడటం లేదని అతని ఫోన్ ఇప్పుడు పని చేయడంలేదని వెంకటేష్ తండ్రి వెంకటరాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇతను ఇంట్లో నుండి పోవడానికి కారణం తెలియలేదని ఇటీవల పోలీస్ పరీక్షల్లో కూడా ఉత్తీర్ణుడైనట్లు తెలిపారు.

ఘనంగా మట్టలాదివారం

నంద్యాల టెక్నో, ఏప్రిల్ 2, ప్రభాతవార్తః ఏసు ప్రభువు తొలిసారిగా జేరుసలంలోకి ప్రవేశించడంతో అక్కడి ప్రజలు క్రీస్తును గాడిదపై తీసుకువస్తు దారిపొడువునా బట్టలు పరిచి మట్టలతో హోసన్నకు జయం, జయం అంటూ స్వాగతం పలికారు. దీనినే క్రైస్తవులు మట్టల పండుగగా అచరిస్తారు. శుభ శుక్రవారంకు ముందు వచ్చే ఆదివారం కావడంతో ఈ ఆదివారంను పరిశుద్ధవారంగా పరిగణిస్తారు. మట్టల ఆదివారంను పురస్కరించుకొని నంద్యాల పట్టణం ఆర్ఎస్‌రోడ్డులోని పరిశుద్ధ సిలువ అధ్యక్ష ఆలయంలో మట్టలాదివారంను ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు మట్టలు చేతబూని ఆలయం చుట్టు తిరిగి కీర్తనలు పాడుతూ దేవున్ని స్తుతించారు. ఆలయ డీనరీ చైర్మన్ కె జోషఫ్ వాక్యసందేశాన్ని అందించారు. ఈకార్యక్రమంలో సంఘ గురువులు, కమిటీ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

'సచివాలయ కన్వీనర్లు కీలకంగా వ్యవహరించాలి'

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లో పార్టీ నియమించిన గృహ సారథులు, గ్రామ, వార్డు సచివాలయ కన్వీనర్లే కీలకంగా వ్యవహరించాలని జేసిఎస్ మండల కన్వీర్, తోళ్లమడుగు సర్పంచ్ మొలక రాజారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి పెర్కొన్నారు. ఆదివారం మండలంలోని నందిపాడు, కల్వాటాల గ్రామాల్లో జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ సారథులు, కన్వీనర్లకు అనేక అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై ఇంటింటికీ తీసుకపోవాల్సిన బాధ్యత మీదేనని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నందిపాడు సర్పంచ్ గుర్విరెడ్డి, కామిని తిమ్మారెడ్డి, బీగాల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

బోయ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేలా అసెంబ్లీలో తీర్మాణం హర్షణీయం

– రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గుంతాదేవి

తుగ్గలి,ఏప్రిల్ 2,ప్రభాతవార్త : బోయ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేలా అంసెబ్లీలో తీర్మాణం చేయడం హర్షణీయమని రాష్ట్ర బోయ వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గుంతదేవి, గుంత రఘులు పేర్కొన్నారు. ఆదివారం బోయ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేలా అసెంబ్లీలో తీర్మాణం తీసుకున్న సందర్భంగా కర్నూలు నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పాదయాత్ర చేస్తూ మేనిఫెస్టోలో వాల్మీకులకు ఎస్‌టి జాబితాలో చేరుస్తానని ఇచ్చిన హామీని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో తీర్మాణం చేయడం వాల్మీకులందరికి హర్షణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ మనోహర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి జ్ఞాననిధి సేవా సంస్థ రూ.52వేలు ఆర్థిక సహాయం

బేతంచెర్ల,ఏప్రిల్2,ప్రభాతవార్త: పట్టణంలోని దుర్గాపేటకు చెందిన శ్రీను(కాకి)కుటుంబానికి జ్ఞాననిధి సేవా సంస్థ ప్రతినిధులు ఆదివారం రూ.52వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.శ్రీను ఈనెల 11వ తేదిన అనారోగ్యంతో మృతి చెందాడు.ఇతనికి భార్య లక్ష్మిదేవితోపాటు నలుగురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.అందరు చిన్న పిల్లలు కావడంతో లక్ష్మిదేవి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుందని గుర్తించి జ్ఞాననిధి సేవా సంస్థ ప్రతినిధులు జె.తిమ్మయ్య,జె.శివ,కె.ఆనంద్,జె.మధుసూదనలతో కూడిన మిత్రబృందం రూ.40,500ల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండుతోపాటు రూ.11,500నగదును లక్ష్మిదేవికి అందించారు.ఈ కార్యక్రమంలో నాగశేషు,సుధాకర్,పలువురు సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

9న రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్

దేవనకొండ,ఏప్రిల్ 2,ప్రభాతవార్త : మండల పరిధిలోని బంటుపల్లి గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి తిరునాల సందర్భంగా రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు,గ్రామస్తులు తెలిపారు. కావున ఆసక్తి గల వారు ఈ నెల 8వ తేదీలోపు ఎంట్రీఫీజు రూ.400లు చెల్లించి టీం పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.15వేలు ఇ వెంకటస్వామి గౌడ్ టిడిపి మండల నాయకులు,ఇ విజయభాస్కర్ గౌడ్ టిడిపి మండల కన్వినర్,రెండో బహుమతి రూ.10వేలు కుమ్మరి సుంకన్న,మూడో బహుమతి రూ.5వేలు దశరథ డిఎస్ఆర్ మండి డోన్ అందచేస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 7569048227,8374146347ను సంప్రదించాలన్నారు.

నేడు 10వరతగతి పరీక్షలు ప్రారంభము

: పదవతరగతి పరీక్షలకు అన్నీ ఏర్పాట్లు పూర్తి

: 419మంది పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు

పగిడ్యాల, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : రాష్ట్ర విద్యాశాఖ 2022- 23 విద్యాసంవత్సరానికి గాను నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాటు పూర్తిచేశామనీ అధికారులు ఛీఫ్‌సూపరింటెండ్‌ంట్, డిపార్టుమెంట్ అధికారులు తెలిపారు. అదివారం వారు మాట్లాడుతూ 3వతేదీ నుండి 15వతేదీవరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందనీ, ఉదయం 9.30గంటల నుండి 12.45గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. విద్యార్థులు పరీక్షకా కేంద్రానికి ముందుగా చేరుకోవడం ఎంతైనామంచిదనీ నిముషం అలస్యమైనా అనుమతిలేదన్నారు. పగిడ్యాల జెడ్పీపాఠశాల పరీక్షా కేంద్రంలో 194 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారనీ, అదేవిధంగా పగిడ్యాల మోడల్‌స్కూల్ పరీక్షా కేంద్రంలో 225 మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. విద్యార్థులకు అన్ని ఏర్పాటు చేపట్టం జరిగిందన్నారు. పడమర ప్రాతకోట జెడ్పీపాఠశాలకు చెందిన 83 మంది విద్యార్థులు, నెహ్రూనగర్ జెడ్పీపాఠశాల విద్యార్థులు 83 మంది, పాత ముచ్చుమర్రి జెడ్పీపాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు, పగిడ్యాల జెడ్పీపాఠశాలకు చెందిన 37 మంది విద్యార్థులు, మోడల్‌స్కూల్ విద్యార్థులు 97 మంది, కస్తూర్బా పాఠశాల విద్యార్థినీలు 39 మంది, లక్ష్మాపురం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినీలు 79 మంది మొత్తం రెండు పరీక్షా కేంద్రాల్లో 419 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. పగిడ్యాల జెడ్పీ పాఠశాల పరీక్షా కేంద్రం ఛీఫ్‌సూపరింటెండెంట్ సలీంభాష, డిపార్టుమెంట్ అధికారి మహమ్మద్‌రఫీ, మోడల్‌స్కూల్ పరీక్షా కేంద్రం ఛీఫ్ సూపరింటెండ్‌ంట్ నాగరమేష్, డిపార్టుమెంటు అధికారిగా దరగయ్య అధికారులు నియమించారు. కస్టోడియన్, సిట్టింగ్ స్క్వాడ్ వి. వెంకటేశ్వర్లను నియమించారు. పరీక్షా కేంద్రాలవద్ద అరోగ్యసిబ్బందిచేత ఉచిత వైద్యాశిబిరంతో పాటు తాగునీటి వసతి ఏర్పాటు చేశామనీ తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు.

వాల్మీకి మహాసభకు భారీగా తరలివెళ్లిన నాయకులు

హాలహర్వి,ఏప్రిల్ 2,ప్రభాతవార్త : కర్నూలులో జరిగిన వాల్మీకి మహాసభకు ఆదివారం హాలహర్వి మండలం నుండి వాల్మీకి నాయకులు భారీగా తరలివెళ్లారు. ముందుగా మండల కేంద్రమైన హాలహర్విలో ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం మండల నాయకుడు అర్థగేరి శ్రీనివాసులు,బాపురం మాజీ సర్పంచ్ నాగేంద్ర,చింతకుంట రాముడులు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వాల్మీకులకు పెద్దపీఠ వేశారని తెలిపారు. వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మాణం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. వాల్మీకులంతా సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయినప్పటి నుండి వాల్మీకులకు అన్ని పథకాల్లో సముచిత స్థానం ఇస్తున్నారని తెలిపారు. సిఎం జగన్ బిసిల పక్షపాతి ఉన్నారని వారు తెలిపారు.

మాజీ యంపిటిసి మృతి

కోవెలకుంట్ల ,ఏప్రిల్ 2,ప్రభాతవార్త : కోవెలకుంట్ల పట్టణానికి చెందిన తెలుగు దేశం యంపిటిసి సభ్యులు సింగారెడ్డి ఉమాదేవి (62) అదివారము మృతి చెందారు.ఈమె గత కొన్ని రోజులుగా కర్నూల్లోని గౌరిగోపాల్ అసుప త్రిలో చికిత్స పొందుతూ అదివారము ఉదయంయ తుది శ్వాస విడిచారు ఈమె మృతికి బనగానపల్లె మాజీ యంయల్ఎ బిసి జనార్దనరెడ్డి, తెలుగు దేశం రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి, గడ్డం నాగేశ్వరరెడ్డిలు సంతాపము ప్రకటించారు.ఈమె తెలుగు దేశం పార్టి తరుపున యంపిటిసిగా పోటీ చేసిన ప్రముఖ వ్యక్తిని ఓడించింది, అలాగే అమె తెలుగు దేశం పార్టి ప్రభుత్వం హయాములో జన్మభూమి కమిటి సభ్యులుగా పని చేశారు. ఈమెకు భర్త, పిల్లలు ఉన్నారు.

డిగ్రీ ప్రిన్సిపల్ సింహాద్రి సస్పెండ్ ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ కృషి

ఆలూరు,ఏప్రిల్ 2,ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలు తొలగించిన ఆలూరు ప్రభుత్వ డిగ్రీ ప్రిన్సిపల్ సింహాద్రి సస్పెండ్ ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ కృషి అని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మైనా అన్నారు. ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సింహాద్రిని సస్పెండ్ చేయాలని ఫిబ్రవరి 6వ తేదీన ఆలూరు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ధర్నాకు స్పందించిన తహశీల్దార్,ఎంఈఓలు డిగ్రీ కళాశాలకు వెళ్లి తొలగించిన స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్,మహాత్మగాంధీ,భారత రాజ్యాంగ నిర్మాత,రాజ్యాంగాన్ని చరించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్,సర్వేపల్లి రాధాకృష్ణ,స్వామి వివేకానంద,నెహ్రూ చిత్రపటాలను పరిశీలించి తొలగించిన చోటనే తిరిగి చిత్రపటాలను పెట్టి స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలు తొలగించిన విషయంపై మరియు గణతంత్ర దినోత్సవం రోజు హాజరు కాని విషయంపై వివరణ కోరగా వారి పట్ల నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చిన విషయాన్ని కమీషనర్ ఆఫ్ కాలేజీయేట్(సిసిఈ)ఆంధ్రప్రదేశ్ పి భాస్కర్‌కు ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 28న ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. స్పందించిన కమీషనర్ మార్చి 29వ తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సింహాద్రిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలు తొలగించి అవమానపరిచి విధులు నిర్లక్ష్యం చేసే ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేసి చర్యలు తీసుకున్నందుకు ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ వారు కమీషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

IIన మండల సర్వసభ్య సమావేశం

దేవనకొండ,ఏప్రిల్ 2,ప్రభాతవార్త : ఈ నెల 11వ తేదీన స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపిపి లక్ష్మీదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గౌరీదేవి ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. మండల సర్వసభ్య సమావేశంలో వ్యవసాయం,ఆర్‌డబ్ల్యుఎస్,గృహ నిర్మాణం,ప్రాథమిక విద్య,ఉపాధి హామీ పథకం,పారిశుద్ధ్యం,ప్రజారోగ్యం, పశుపోషణ,రెవెన్యూ, పంచాయతీరాజ్,విద్యుత్ వంటి అంశాలపై చర్చిస్తున్నట్లు తెలిపారు. కావున మండలంలోని ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్

మద్దికెర,ఏప్రిల్ 2,ప్రభాతవార్త : ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష (ఈఏపిసిఈటి) ఇంటర్ ఎంపిసి పూర్తయిన విద్యార్థిని,విద్యార్థులకు ఈ నెల 6వ తేదీ నుండి మే 14వ తేదీ వరకు దాదాపుగా 33రోజుల పాటు ఆపద్బాంధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత ఎంసెట్ కోచింగ్ ఇవ్వనున్నట్లు సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు చొక్కా సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థిని,విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఉచిత ఎంసెట్ కోచింగ్ ఇవ్వబడునన్నారు. గుంతకల్ పట్టణంలోని ఇండియన్ బ్యాంక్ దగ్గర గల గౌతమ్ స్టడీ సర్కిల్ నందు కోచింగ్ ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నిత్యన్నదాన వితరణకు 2లక్షలు దాతలు విరాళం

శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్02,ప్రభాతవార్త : శ్ర

వాల్మీకుల గుండెల్లో ముఖ్యమంత్రి జగన్ చిరస్థాయిగా నిలిచిపోతారు

- కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వాల్మీకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, వైసీపీ జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్సీ అలంపూరు మధుసూధన్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోష్, పంచాయితీరాజ్ జోనల్ ఇంచార్జీ వీరుపాక్షిలు పేర్కొన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో తీర్మాణించి కేంద్ర ప్రభుత్వానికి పంపిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ వాల్మీకుల అధ్వర్యంలో ఆదివారం వాల్మీకుల మహాసభ నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున వాల్మీకులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆలూరు నియోజకవర్గం నుంచి దాదాపు 200 వాహనాలతో గుమ్మనూరు జయరాం యువత భారీ బైక్ ర్యాలీతో నగరంలో వున్న వాల్మీకి విగ్రహం ముందు చేరుకొని పూలమాలలు వేసి వేదికపై ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 70 సంవత్సరాల వాల్మీకుల కలను సాకారం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అండగా నిలబడదామని పిలుపునిచ్చారు. వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించడాన్ని చంద్రబాబు ఓర్వలేకపోతున్నారని అందరిని రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్టీలకు ఎలాంటి అన్యాయం జరగకుండా ఇటు వాల్మీకులకు న్యాయం చేస్తు జోనల్ వ్యవస్థ ద్వారా సమన్యాయం చేస్తున్నారన్నారు. ఎప్పుడు లేని విధంగా వాల్మీకులకు 105 పదవులు కేటాయించి వాల్మీకులకు

జగన్‌మోహన్‌రెడ్డి అరాధ్యదైవంగా నిలిచారని త్వరలో వాల్మీకులకు ఎస్టీహోదా లభిస్తుందన్నారు. అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తు ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని 70 సంవత్సరాల చరిత్రలో ఎందరో హేమ హేమిలు పదవులు చేపట్టినా వాల్మీకుల గోడును పట్టించుకోలేదని కేవలం ముఖ్యమంత్రి జగన్ మాత్రమే మొదటిసారి వాల్మీకులకు న్యాయం చేస్తున్నారని కొనియాడారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చగలిగే సత్తా ఒక్కజగన్‌కే ఉందని చంద్రబాబు రెండు మూడు పదవులతో సరిపెట్టారని కానీ జగన్ దానికి భిన్నంగా వాల్మీకులకు అన్నిపదవుల్లో సముచిత స్థానం కల్పించారని పేర్కొన్నారు.

టీడీపీ ముఖ్యనేతలతో.. సమన్వయ కమిటీ సమావేశం

- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

బనగానపల్లెరూరల్, ఏప్రిల్2, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు ఈనెల 7వ తేదిన జరగనున్న జోన్-4 సమీక్షా సమావేశ కార్యక్రమానికి నారా చంద్రబాబు నాయుడు వస్తున్న సందర్భంగా నెల్లూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలతో సమన్వయ కమిటీ సమావేశాన్ని ఒంగోలు, నెల్లూరు పార్లమెంట్ల కోఆర్డినేర్, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదివారం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జోన్-4 సమీక్షా సమావేశానికి తగు ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా నారా చంద్రబాబు నాయుడు ఈ సమావేశంలో క్లస్టర్, యూనిట్, మండల ప్రెసిడెంట్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో, పార్లమెంట్ అధ్యక్షులతో పారీ తీసుకోబోతున్న నిర్ణయాలు, ప్రజా వ్యతిరేకత మీద ఎలాంటి పోరాటాలు చేయాలనే అంశాలపై, గ్రామాల వారిగా, నియోజకవర్గాల వారిగా తగు సూచనలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని అందువల్ల అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఈ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకతను చూపుతున్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక్క చంద్రబాబు నాయుడికే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ హజీజ్, సమన్వయ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్

కర్నూలు, ఏ ప్రిల్ 02, ప్రభాతవార్త : జిల్లాలో 26 కేజీబీవీల నుండి 912 మంది విద్యార్థినిలు రేపటి నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోతున్నారు. ఆ విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ పరీక్షలు రాసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆడపిల్లలకు పదవ తరగతి పరీక్షలు ఉత్తీర్ణులవటం ఎంత అవసరమైనదో వివరించారు. చక్కటి ప్రణాళికతో పరీక్షలకు విద్యార్థినులను సిద్ధం చేసిన కేజీబీవీ ప్రిన్సిపాల్లను మరియు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల నుండి విద్యార్థినులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో పదవ తరగతి విద్యార్థులకు మిల్లెట్ చిక్కీలు ఇవ్వడం ,విజయ దీపికలను అందించడం ,మోటివేషనల్ క్లాసెస్ ను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషాన్ని కలుగ చేసిందని తమపై కలెక్టర్ గారు మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తామని వంద శాతం ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ సునీత, కేజీబీవీ ప్రిన్సిపాల్లు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

తెలుగుదేశం వైపు యువత..

- నారా లోకేష్ పాదయాత్రకు విశేష స్పందన

- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిన లోకనాథ్

పత్తికొండ, ఏప్రిల్2, ప్రభాతవార్త : తెలుగుదేశం వైపు యువత ఉందని, యువగళం పేరుతో నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిన లోకనాథ్ అన్నారు. నారా లోకేష్ 58వ రోజు ధర్మవరం నియోజకవర్గ పరిధిలో పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో బత్తిన లోకనాథ్ పాల్గొని నారా లోకేష్‌తో కలిసి నడిచారు. ఈ సందర్భంగా బత్తిన లోకనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత టిడిపికి పట్టం కట్టారన్నారు. 2024ఎన్నికల్లో కూడా రాష్ట్ర ప్రజలు వైసిపికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్నారన్నారు. వైసిపి పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా పాదయాత్రకు వచ్చే జన ప్రభంజనాన్ని ఆపలేరన్నారు. సైకో పోవాలంటే సైకిల్ రావాలని ఆయన తెలిపారు. బత్తిన లోకనాథ్ నియోజకవర్గంలోని యువత తదితర అంశాలపై నారా లోకేష్‌తో చర్చించారు.

క్రీడలు ఎంతో దోహదపడతాయి

ఆదోని, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని నారాయణ పాఠశాలల ఏజిఎం రమేష్ కుమార్ అన్నారు. ఆదివారం కర్నూలు నగరంలో రమేష్ కుమార్ ఆద్వర్యంలో జరిగిన నారాయణ ప్రీమియర్ లీగ్‌లో ప్రతిభ చాటిన ఆదోని నారాయణ విద్యాసంస్థ పలు క్రీడల్లో డార్జ్ బాల్ బాలుర, బాలికలు మొదటి బహుమతి సాధించడం జరిగింది. స్కిప్పింగ్ రేస్‌లో మొదటి బహుమతి నాలుగవ తరగతి చదువుతున్న హిమశ్రీకి రావడం జరిగింది. రెండో బహుమతి నాల్గవ తరగతి చదువుతున్న సాయి జ్ఞానేశ్వరి సాధించింది. బాలుర విభాగంలో ఐదో తరగతి చదువుతున్న జీవన్‌కు మొదటి బహుమతి రావడం జరిగింది. డాగ్ ద బాల్ రేస్ విభాగంలో రెండవ తరగతి చదువుతున్న ఎస్కే మధిహ ఫిర్దోస్ మొదటి బహుమతి, ఒకటవ తరగతి చదువుతున్న శశిప్రియ రెండో బహుమతి సాధించడం జరిగింది. అలాగే బాలుర విభాగంలో రెండవ తరగతి చదువుతున్న ఈరన్న, ఖాదర్ భాషాలు మొదటి బహుమతి సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ జాఫర్ ఆద్వర్యంలో పిఈటి ప్రసాద్ విద్యార్థులకు పలు క్రీడల్లో శిక్షణ అందించడంతో తమ పిల్లలు జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు.

రాజకీయ పార్టీలన్ని పైన ఒకమాట.. లోపల ఒకమాట..!

- రాయలసీమ ఏడారికి పార్టీలు కారణం..!

నంద్యాల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: రాయలసీమ ఏడారి ప్రాంతం కాకుండా చైతన్యవంతులైన రాయలసీమ ప్రజల భాగస్వామ్యంతో సిద్ధేశ్వరం అలుగు నిర్మాణాన్నిసాధించేందుకు రాయలసీమకు దశాబ్దాలుగా జరుగుతున్న అన్యాయాన్ని సభ్య సమాజం ముందుంచడంలో విజయవంతం అయ్యామని రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడి పేర్కొన్నారు. ఆదివారం ఓ ప్రైవేట్ హోటల్‌లో 11వ వార్షికోత్సవం కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వైయన్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి రాయలసీమ జిల్లాల నుంచి రైతు ప్రతినిధులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012 సంవత్సరంలో అవిర్భావమైన రాయలసీమ సాగునీటి సమితి అధ్వర్యంలో రాయలసీమ ప్రజలకు పలు రూపాల్లో ప్రధానంగా ప్రత్యక్ష సమావేశాల్లో అవగాహన కల్పించి వారిని చైతన్య దిశగా అడుగులు వేయించడంలో విజయవంతం అయిందని సగర్వంగా చెప్పుకోచ్చారు. రాజకీయ పార్టీలన్ని పైన వద్దు కింద ముద్దు అంటూ మధ్యన ఉన్న రాయలసీమ ప్రాజెక్టుల ఊసే ఎత్తడం లేదని ఆయన విమర్శించారు. రాయలసీమలో అన్ని రంగాల అభివృద్ధికి కీలకమైన ఓ ప్రత్యేక ఇన్సిట్యూషన్‌ను అభివృద్ధిచేస్తామని ప్రకటించారు. సమితి ఏర్పడి నాటి నుంచి ఇప్పటి వరకుచేపట్టిన అనేక కార్యక్రమాల ఛాయ చిత్రప్రదర్శన అందరిని ఆకర్శించింది. భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలకు రాయలసీమ ప్రజలు అండగా నిలబడాలని ఆయన కోరారు. సమావేశంలో రాయలసీమ సాగునీటి సమితి ఉమ్మడి చిత్తూరు ప్రతినిధులు మాగంటి గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాము, కడప జిల్లా ప్రతినిధులు బ్రహ్మానందరెడ్డి, గుర్రప్ప, వెంకటసుబ్బయ్య, నంద్యాల జిల్లా ప్రతినిధులు ఏర్వ రామచంద్రారెడ్డి, ఉప్పలపాటి బాలీశ్వర్‌రెడ్డి, ఎంసి కొండారెడ్డి, మహమ్మద్ గౌస్, రామకృష్ణారెడ్డి, వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సర్కారిసేవగా పల్లకీ ఉత్సవం

శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్02, ప్రభాతవార్త : లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు నిర్వహించారు.

వచ్చే ఎన్నికల్లో జగన్‌కి రుణపడి నిలబడదాం

- వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు

కర్నూలు రూరల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : వచ్చే 2024ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వాల్మీకులు రుణపడి అండగా నిలబడదామని వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో సిఎం జగన్ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చడానికి తీర్మాణం చేసి కేంద్ర ఆమోదానికి ఫైలును పంపడంతో సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలపడానికి ఉమ్మడి కర్నూలు జిల్లా వాల్మీకి కులానికి చెందిన ప్రజలు, నాయకులందరు కర్నూలులోని జిల్లా పరిషత్ కార్యాలయం నుండి బయలుదేరి కిసాన్ ఘాట్ కేంద్రం దగ్గర ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, కర్నూలు మేయర్ బివి రామయ్య, ఎమ్మెల్సీ మధుసూదన్‌తో పాటు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్‌ను వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు వాల్మీకి కుల పెద్దలతో ఎమ్మెల్యే స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు తీర్మాణం చేసిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్‌తో పాటు వెంకాయపల్లె ఎల్లమ్మ ఆలయ పూజారులు ఎల్లరాజు, బాలు, నారాయణ, నాగేంద్ర, గార్గేయపురం గోవర్ధన్ తదితర వాల్మీకి నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేస్తూ ముందుకెళ్లాలి

కన్వీనర్ మధుసూదన్‌శర్మ

- సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లతో సమావేశం

ఆదోనిటౌన్, ఏప్రిల్02, ప్రభాతవార్త ; సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు సమన్వయంతోనే కలిసిమెలిసి పని చేయాలని ఆదోని వైఎస్సార్సీపీ జేసీఎస్-2 కన్వీనర్ మధుసూదన్‌శర్మ తెలిపారు. ఆదివారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఈనెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరగనున్న జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమంపై సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లకు దిశానిర్దేశం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానసపుత్రిక సచివాలయ వ్యవస్థ ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలుతీరును మరింతగా సంక్షేమ అభివృద్ధికి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈనెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరగనున్న జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమంలో భాగంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లకు కేటాయించిన మా నమ్మకం నువ్వే అనే కిట్లలో జేబుకు బ్యాడ్జిలను తగిలించుకుని ప్రజా పుస్తకం ద్వారా ఐదు అంశాలపై ప్రజా అభిప్రాయ సేకరణ చేయాలన్నారు. సమ్మతమైతే ఇంటికి, సెల్‌ఫోన్‌కు స్టిక్కర్‌ని అంటించి 8296082960కు మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందజేయడానికి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి వారధిగా అందరూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

హాజీ మాబుసాహెబ్ ఆత్మీయ స్వాగతం

నందికొట్కూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: మక్కా (ఉమ్రా) యాత్ర ముగించుకొని తిరిగి వచ్చిన ముస్లిం మైనార్టీ నేత రబ్బాని గ్రూప్ ఆఫ్ అధినేత హాజీ మాబ్‌సాహెబ్‌కు హైదరాబాద్‌లో ఘనంగా ఆత్మీయ స్వాగతం లభించింది. ఆదివారం ఉదయం హైదరాబాద్ విమానాశ్రయంలో హైదరాబాద్ డిఐజి సిద్దిక్ సాబ్ ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో కుటుంబ సభ్యులు, నందికొట్కూరు ప్రముఖులు కలిసారు.

'రామ్‌కో సిమెంట్‌పై న్యాయ పోరాటం చేస్తాం'

- స్థానికులకు తీవ్ర అన్యాయం చేస్తున్న రామ్‌కో -విఆర్ రామిరెడ్డి

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : రామ్‌కో సిమెంట్ పరిశ్రమ ఏమాత్రం ప్రభుత్వ నిభంధనలు పాటించకుండా ఈప్రాంత ప్రజలకు, రైతులకు తీవ్ర అన్యాయం చేస్తోందని రామ్‌కో పరిశ్రమపై న్యాయ పోరాటం చేస్తామని వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, తాడిపత్రి నియోజకవర్గ మాజీ ఇంచార్జి విఆర్ రామిరెడ్డి అన్నారు. ఆదివారం కొలిమిగుండ్ల మండలం కనకాద్రిపల్లె గ్రామంలోని తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమకు అనుమతులు తీసుకునే సమయంలో మిగులు భూములు కొనుగోళు చేస్తామని, స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని అనేక నిభంధనలు అంగీకరించి, ప్రస్తుతం వాటిని తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. భూములు కోల్పోయిన ఈప్రాంత రైతు పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా, ఇతర జిల్లాలకు చెందిన వారిని ఉద్యోగులు నియమించుకోవడం తీవ్ర అన్యాయమని ఆక్షేపించారు. గ్రామాల్లో సిఎస్ఆర్ నిధుల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. గ్రామాల్లో ప్రజలకు రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని విఆర్ రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ ఓబులేషు, గౌడు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పత్తికొండ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : ఉరి వేసుకుని పింజరి లాలప్ప(35)అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నలగదొడ్డి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఇతని మరణంపై తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బలవన్‌మరణం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్యతో మనస్పర్థలు కారణంగా జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని చనిపోయినట్లుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

నంబర్ ప్లేట్ లేని 81వాహనాలు సీజ్..

: ప్రతి వాహనాదారుడూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి....

: ర్యాష్ డ్రైవింగ్ ట్రిపుల్ రైడింగ్ రాంగ్ రూట్ డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి.....

: నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాల తప్పవు..

: వాహనదారులు భద్రత కోసమే పోలీసుశాఖ పని చేస్తున్నదని ప్రజలు అర్థం చేసుకోవాలి...

: పోలీసులకు ప్రజలు సహకరించండి..

: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు.

: జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్...

కర్నూలు క్రైమ్, ఏప్రిల్, 02, ప్రభాతవార్త ; రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన చేసేలా చర్యలు చేపట్టాలని జరిమానాల కంటే అవగాహన కల్పించడం ముఖ్యమని జిల్లా పోలీసు యంత్రాంగం సమిష్టిగా కృషి చేసి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. హెచ్‌టిటిపి://కర్నూలు పోలీసు.ఇన్/ట్రాఫిక్ మిత్ర/ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినట్లు ట్రాఫిక్ మిత్ర పోలీసు వెబ్ సైట్ కు ప్రజలు యువకులు పంపించిన ఫోటోల ఆధారంగా ఇప్పటి వరకు 3,756 మంది పై ట్రాఫిక్ మిత్రకు ఫిర్యాదులు వచ్చాయి. కర్నూలు ట్రాఫిక్ పోలీసు విభాగం వారు నిర్ధారణ చేసి 216 మంది పై 1 లక్ష 32 వేల 360/- జరిమాన విధించారు. గత వారం రోజులుగా మార్చి 26 నుండి ఏప్రిల్ 1 వరకు తేది వరకు ట్రాఫిక్ నిబంధరలు ఉల్లఘనలో భాగంగా వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్సులు లేని వారిపై 78 కేసులు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 1,806 కేసులు మైనర్ల పై 9 కేసులు. ఒన్‌వే లో రాంగ్ రూట్ వెళ్ళిన వారిపై 32 కేసులు. మొబైల్ మాట్లాడుతూ వాహనం నడిపిన వారిపై 113 కేసులు. ఏలాంటి రికార్డులు పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన వారి పై 3,546 కేసులు. సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కారు జీవులు తదితర వాహన చోదకుల పై 176 కేసులు. అతివేగంతో వెళ్లిన వాహనాల పై 440 కేసులు. ఓవర్ లోడింగ్‌తో వేళ్లిన వాహానాల పై 81 కేసులు. త్రిబుల్ రైడింగ్ పై 336 మంది కేసులు. రాంగ్ పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహానాల పై 125 కేసులు. రాంగ్ పార్కింగ్ చేసిన త్రీవీలర్

మరియు ఫోర్ వీలర్ వాహనాల పై 205 కేసులు. డ్రంకన్ డ్రైవ్ 18 కేసులు నంబర్ ప్లేట్ లేని 81వాహనాలు సీజ్. మొత్తం 5 లక్షల 45 వేల ఈ-చలనాల పెడింగ్‌లో ఉన్నాయని ఈ చలనాలను రూ.32 లక్షల 17 వేల రికవరీ చేశామన్నారు. వాహనదారులు ట్రాఫీక్ పోలీసుల నిబంధనలు పాటిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా గమ్యాలకు క్షేమంగా చేరాలని ప్రాణనష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని ప్రజలకు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ విజ్ఞప్తి చేశారు.